ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 18 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# గంజాయి విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్



కరీంనగర్ క్రైం,జూన్ 17,ప్రజాజ్యోతి: నగరంలోని వావిలాలపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించి ప్రధాన నిందితుడు బెజ్జంకి లోకేష్ (22)ను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 22 గంజాయి ప్యాకెట్లు,4 గంజాయి చాక్లెట్లు,పల్సర్ బైక్,6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.మరో ముగ్గురు గంజాయి వినియోగదారులను కూడా విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు.కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం నిందితులను కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు.గంజాయి విక్రేతలపై కఠిన చర్యలు కొనసాగుతాయని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు.




# ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణేది?

14లో..

- విద్యాశాఖకు కనిపించడం లేదా?
- విద్యా సంస్థలపై చర్యలు ఎప్పుడు?
- విద్యార్థుల భద్రత ఎవరి బాధ్యత?
- నిబంధనలు ఉల్లంఘిస్తున్నా నో యాక్షన్! వీరికి అండదండలు ఎవరివి?

## నిద్రలో విద్యాశాఖ..!

కరీంనగర్ క్రైం,జూన్ 17,ప్రజాజ్యోతి:విద్యార్థుల భద్రత విషయంలో పోలీసులు, రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు ఇటీవల చేపట్టిన ప్రత్యేక తనిఖీలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.నిబంధనలు పాటించకుండా విద్యార్థులను తరలిస్తున్న స్కూల్స్,కాలేజీల బస్సులు,ఆటోలు,వ్యాన్లపై అధికారులు కొరడా ఝుళిపిస్తూ జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం కొన్ని వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలు

# సాగునీరు ఇవ్వకపోతే రైతులతో మహాధర్నా: చేపడుతాం

– మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కొత్తపల్లి,, జూన్ 17:(ప్రజాజ్యోతి ) కొత్తపల్లి మండల రైతులకు వారం రోజుల్లోగా సాగునీరు అందించకపోతే రైతులతో కలిసి ఆచంపల్లి వద్ద మహాధర్నా నిర్వహిస్తామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని



# అర్బన్ చాలెంజ్ ఫండ్" డీపీఆర్‌లను గడువులోగా పూర్తి చేయాలి: సీడీఎంఏ అధికారిణి శ్రీదేవి

కరీంనగర్ కార్పొరేషన్ , జూన్ 17:(ప్రజాజ్యోతి ):- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సౌజన్యంతో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం "అర్బన్ చాలెంజ్ ఫండ్" కింద కరీంనగర్ నగరంలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టుల సమగ్ర నివేదికల (డీపీర్ ) తయారీపై బుధవారం



# పిఎసిఎస్ ను సందర్శించిన కేంద్ర మంత్రి



**చొప్పదండి, జూన్ 17 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పనితీరును బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన ఔషధీ కేంద్రాన్ని పరిశీలించారు. పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. బయట సాధారణ మెడికల్ షాపులలో దొరికే మందులు జన ఔషధీ కేంద్రాలలో 50 నుంచి 80 శాతం వరకు తక్కువ ధరలకు లభిస్తాయి అని, అందరూ వీటిని వాడుకోవాలని సూచించారు. పేద , మధ్యతరగతి కుటుంబాలకు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రం ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు. ప్రజలు అపోహాలు వీడి మందులను తమ ఆరోగ్య అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సంఘ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణపు పని తీరును పరిశీలించారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి ప్రాజెక్టు వివరాలను కేంద్ర మంత్రికి వివరించారు. సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా చొప్పదండి సంఘానికి ఈ సోలార్ పవర్ ప్రాజెక్టు ప్లాంట్ మంజూరు చేయడం జరిగిందని, దీనికి నాబార్డ్ ద్వారా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కరీంనగర్ నుండి మూడు కోట్ల 40 లక్షల రుణం మంజూరు అయిందని, సంఘ వాటగా 40 లక్షలు మొత్తంగా ప్రాజెక్టు వ్యయం మూడు కోట్ల 80 లక్షలు నిర్మాణానికి అవుతుందని, దీని ద్వారా సంఘానికి ప్రతి ఏటా దాదాపు 50 లక్షల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. నిర్మాణ పనులు తొందరగా ముగించి ఉత్పత్తిని ప్రారంభించాలని అధ్యక్షులు, కార్యదర్శులకు సూచించారు. సంఘం ద్వారా రైతులకు విశిష్ట సేవలు అందిస్తూ సంఘాన్ని లాభాల బాటలో ముందుకు నడిపిస్తూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో అవార్డులు సాధించినందుకు గాను సంఘ పాలకవర్గాన్ని సిబ్బందిని రైతులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, సంఘ కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు గుర్రం ఆనంద్ రెడ్డి, కోసం తిరుపతిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, మంగళరాపు మల్లారెడ్డి,దుర్గం పద్మ,బండారి కొమురయ్య, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మూలనపడ్డ వాటర్ ప్లాంట్‌కు మోక్షం..

## – త్వరలోనేపునరుద్ధరిస్తామన్న మున్సిపల్ చైర్మన్, పుల్కం రాజు

**వేములవాడ,జూన్,17:ప్రజాజ్యోతి.** ప్రజా పాలన సభల సమస్యలపై తక్షణ స్పందన.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజులపై ప్రజల హర్షంప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా మరియు ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. ఇటీవల పట్టణంలో నిర్వహించిన 'ప్రజా పాలన – పట్టణ ప్రణాళిక' వార్డు సభలో 11వ వార్డుకు సంబంధించిన దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో పాటు వార్డు నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్, తానే స్వయంగా చొరవ తీసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి ఆయా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కార మార్గాలు కనుగొనాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును ఆదేశించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బుధవారం 11వ వార్డులో మున్సిపల్ ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. గత కొంతకాలంగా సాంకేతిక మరియు కొన్ని అనివార్య కారణాల వల్ల పూర్తిగా మూలనపడ్డ స్థానిక మంచినీటి వాటర్ ప్లాంట్‌ను కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వేసవి కాలంతో పాటు సాధారణ రోజుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ ప్లాంట్ పునరుద్ధరణ ఎంతో అవసరమని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ మంచినీటి ప్లాంట్‌కు త్వరలోనే మోక్షం కల్పించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నిధుల మంజూరుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వార్డులోని పలు వీధులు, గల్లీలలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారు నిత్యం ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రహదారుల ఇబ్బందులను అడిగి




తెలుసుకున్నారు. ముఖ్యంగా అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిన దుస్థితిని స్వయంగా గమనించిన ఆయన, సీసీ రోడ్ల నిర్మాణాలపై మున్సిపల్ ఏఈతో చర్చించారు. వెంటనే రంగంలోకి దిగి సంబంధిత ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలు తీసుకునే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి దగ్గరుండి నిర్వహించారు. వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగంగా ప్రారంభిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ?పట్టణ ప్రగతిలో భాగంగా వార్డు సభల ద్వారా వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపడం, ఎమ్మెల్యే ఆదేశించిన వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయికి వచ్చి తక్షణమే స్పందించడం పట్ల 11వ వార్డు స్థానిక ప్రజలు మరియు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, మున్సిపల్ ఏఈ అ–నన్య, స్థానిక వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట జూన్ 17 ( ప్రజా జ్యోతి)** గంభిరావు పేట మండలం పొన్నాల పల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కూడా రమేష్‌ఆధ్వర్యంలోప్రధానమంత్రి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవ స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మరియు భాజపా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పిలుపుమేరకు బుధవారం రోజున అమ్మ పేరును స్మరించుకుంటూ భూమికి పచ్చని వరం వరం అని బీజేపీ నాయకులు మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తున్న సేవాభావం! ప్రతి మొక్కలో మాతృస్మృతి, ప్రతి అడుగులో సమాజం పట్ల బాధ్యత -- ఇదే నిజమైన సేవా రాజకీయాల గుర్తు అని, ఈ కార్యక్రమంలో సేవ స్ఫూర్తి జిల్లా కో కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ బండ దేవయ్య సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస చారి నర్సింలు దేవరాజు నరేష్ నవీన్ రాజు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,జూన్,17:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామానికి చెందిన జవ్వాజి సత్తవ్వ అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల ఏల్ ఓసీ వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పోక్సో హత్య కేసులో సంచలన తీర్పు



**వేములవాడ,జూన్,17:ప్రజాజ్యోతి.** చందుర్తి, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుతో పాటు,అదే బాలిక హత్య కేసులో నిందితుడికి పొక్సో కేసులో 20 సం.హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయ ఎమూర్తి రాధికా జైస్వాల్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. కోడిమ్యాల్ మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికా వేధింపులకి గురి చేసిన విషయంలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన అదే మైనర్ బాలిక హత్య కేసులో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడటౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో చందుర్తి,వేములవాడ కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, మహేందర్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బండపల్లి నవీన్ కి పొక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 7000 జరిమాన , హత్య కేసులో జీవిత ఖైదు రూ. 5000/- విధించారు. సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించు కోలేరని, శిక్షల తోనే సమాజంలో మార్పు వస్తుందని ,పోలీసులు, ప్రా సిక్యూషన్ వారు వ్యహాత్మకంగా న్యాయ నిరూపణ,న్యాయ విచార ణ జరిపి శిక్షలు పడేల చెస్తారని సూచించారు. ఈ కేసులలో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన పొక్సో కేసులో అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ,ప్రస్తుత డిఎస్పీ శ్రీని వాసులు,ఎస్.ఐ రమేష్,హత్య కేసులో అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెం ట శ్రీనివాస్,కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడ ు,కోర్టు కానిస్టేబుల్స్ మహేందర్, లతీఫ్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబు ల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# సోలార్ ప్లాంట్ పెట్టండి లాభాలు ఆర్జించండి

- ఏటా రూ.50 లక్షలు ఆర్జించే అవకాశం
- నాబార్డు ద్వారా రుణం పొందండి
- సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 1 శాతం వడ్డీకే రుణాలు
- సహకార సంఘాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు
- వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడి
- జన ఔషధి కేంద్రాలను వినియోగించుకోవాలని పిలుపు





**చొప్పదండి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 1 మెగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు నాబార్డు ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. సక్రమంగా ఈఎంఐ చెల్లించే సహకార సంఘాలకు 1 శాతం వడ్డీకే రుణాలు లభిస్తాయన్నారు. బుధవారం చొప్పదండి పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత జన ఔషధి కేంద్రాన్ని సందర్శించారు. జన ఔషధి కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ఖర్చుతో జన ఔషధిలో మందులు అందుబాటులో ఉన్నాయని, వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు, రుణం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు.పీఎం కుసుం పథకంలో భాగంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతానికిపైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిసారి చొప్పదండిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయం. ఈ ప్లాంట్ ధ్వారా 1 మెగావాట్ కరెంట్ ను ఉత్పత్తి చేయవచ్చు. ఒక్కో యూనిట్ ను 3 రూపాయల చొప్పున విద్యుత్ డిస్కంలు కొనుగోలు చేస్తాయి. వాస్తవానికి 1 మెగావాట్ ఉత్పత్తి కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చు 3 కోట్ల 80 లక్షల రూపాయలు. సహకార సంఘం 40 లక్షలు వెచ్చించాలి. మిగిలిన 3 కోట్ల 40 లక్షల రూపాయలను నాబార్డ్ సంస్థ రుణం రూపంలో ఇస్తోంది. వడ్డీ 4 శాతం. ఒకవేళ సక్రమంగా ఈఎంఐ చెల్లిస్తే 3 శాతం వడ్డీని తిరిగి చెల్లిస్తుంది. అంటే ఒక శాతానికే లోన్ వచ్చినట్లవుతుంది. సోలార్ ప్లాంట్ ద్వారా ఒక్కో సహకార సంఘానికి ఏటా 50 లక్షల ఆదాయం సంపాదించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 5 సోలార్ ప్లాంట్లు మాత్రమే ఏర్పాటయ్యాయి. అందులో కరీంనగర్ లోని చొప్పదండిలో ఏర్పాటైంది కాగా మిగిలినవి పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటయ్యియి. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని ఆదాయం సమకూర్చుకోవాలి. కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుంది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా పెట్టుకుంటే 9 శాతం వడ్డీతో రుణం లభిస్తుది. సక్రమంగా కడితే 3 శాతం మినహాయింపు ఉంటుంది. సోలార్ ప్లాంట్ పెట్టుకోవాలంటే 3 ఎకరాల స్థలం అవసరం. తద్వారా 1 మెగావాట్ కరెంట్ ఉత్పత్తి అవుతుంది. ఏటా పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. భూమి లభ్యత కలిగిన వారు వెంటనే సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, కౌన్సిలర్లు రాజన్నల రాజు ,జిట్ట మంగ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గొల్ల గట్టయ్య , గుండేటి శివశంకర్ మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, చల్ల అనుష్ ,మాజీ సర్పంచ్ గుంట రవి, మాజీ ఎంపిటిసి తోట కోటేష్, చిట్యాల పల్లి ఉపసర్పంచ్ బాలు, మాజీ సర్పంచ్ రఫిక్ మొహమ్మద్ ,యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం ,గంగు సంపత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఏనుగు దామోదర్ రెడ్డి, కల్లెం మనీష్ రెడ్డి ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు తిరుపతి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మాజీ మండలం అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, బత్తిని ప్రశాంత్, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, విలాసాగరం అంజయ్య ,జక్కుల శంకర్, దొంతి సారపు సంపత్, గాండ్ల సతీష్, అంజయ్య, రాపల్లి శ్రీనివాస్, దుశాంత్ రెడ్డి, అనుకారి సాయి కృష్ణ, గుండె వెంకటేష్, సింగసాని రాములు, గస్కంటి రవి,సాదుల రమేష్, దయ్యాల శేఖర్ , వెంకటరమణ, గాండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులవద్దకువచ్చినచైర్మన్వేములవాడమున్సిపల్,కార్యాలయంలోమానవీయదృశ్యం

**వేములవాడ,జూన్,17:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఒక మానవీయ సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా సామాన్యులు అధికారుల గదుల చుట్టూ తిరగడం చూస్తుంటాం. కానీ, ఇందుకు భిన్నంగా మున్సిపల్ చైర్మన్ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. ?పట్టణానికి చెందిన ఇద్దరు దివ్యాంగులు జీవనోపాధి కోసం ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. అయితే, వారు నడవలేని స్థితిలో ఉండటంతో కార్యాలయం లోపలికి వెళ్లలేక, ఎండలోనే తమ ప్రత్యేక వాహనాలపై బయట నిలిచిపోయారు. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది చైర్మన్ పుల్కం రాజుకు సమాచారం అందించారు. ఆ వెంటనే చైర్మన్ తన చాంబర్ నుంచి బయటకువచ్చారు. వాహనాలపై ఉన్న దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోన్లు అందితే తాము చిన్నపాటి కిరాణా లేదా చిరు వ్యాపారాలు చేసుకుని సొంతంగా జీవనోపాధి పొందుతామని వారు చైర్మన్‌కు వివరించారు. దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి చలించిన చైర్మన్.. వెంటనే అధికారులను అక్కడికే పిలిపించారు. అర్హులైన ఆ ఇద్దరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా, త్వరితగతిన లోన్లు అందించేలా అవసరమైన అధికారిక ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. నడవలేని స్థితిలో ఉన్న తమ



వద్దకే వచ్చి కొండంత అండగా నిలిచిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మానవతా దృక్పథానికి దివ్యాంగులు భావోద్వేగంతో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేస్తూ ప్రకటించాలి

## – ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదురు వెంకన్న




కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 17 ( ప్రజాజ్యోతి ) ఆర్టీసీ ఉద్యోగులందరిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇదురు వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సమావేశంలో భవిష్యత్ కార్యచరణపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 55 రోజుల సమ్మెను నిర్దాక్షిణంగా అణచివేశారని వాపోయారు. ఈ క్రమంలో ఆర్టీసీ కార్మికులు 36 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం కనికరించకపోగా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదన్నారు. కార్మిక సంఘాలు లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మికుల వేతన సవరణ, కేటగిరీల ఖాళీల భర్తీ, పనిభారం తగ్గింపు వంటి డిమాండ్ల కోసం ప్రభుత్వం ఉద్యమించామన్నారు. 2023లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తమ డిమాండ్లకు సానుకూలంగా స్పందించి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడంతో ఏప్రిల్ 22న సమ్మెకు దిగామని, ఈ క్రమంలో తొందరపడి శంకర్ గౌడ్ అనే కార్మికుడు మరణించడం బాధాకరమన్నారు. దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర కేబినెట్లో మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి చర్చలకు పిలిచింది. అప్పుడు సీఎం ముందుగా విలీనం కావాలా గుర్తింపు సంఘం ఎన్నికలు కావాలా అని అడిగితే కార్మిక సంఘాలకు ముందు గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ప్రస్తుతం ముందుగా గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీనం అంటూ సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించి కార్మికులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. ముందుగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆర్టీసీ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనమే చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ సమ్మె తర్వాత ఈ ఏడాది మే1న ఆర్టీసీ కార్మిక సంఘాలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడినప్పుడు తాము విలీనమే ముందు జరగాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అన్ని కార్మిక సంఘాలు కూడా ముందు విలీనానికే మొగ్గు చూపుతున్నందున సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియను ఆపేసి విలీన ప్రక్రియను చేపట్టాలని కోరారు. 18న కేబినెట్ సమావేశంలో చర్చించి విలీన ప్రక్రియను ప్రకటించి కార్మికుల గందరగోళ పరిస్థితులకు తెరదించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులందరిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్‌మెంట్ డేట్ ప్రకటించాలన్నా రు. ప్రభుత్వం స్పందించక పోతే మరో ఉద్యమానికి ఆర్టీసీ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రెస్ మీట్ లో ఎ. ఐ. టీ. యు.సి రాష్ట్ర కార్యదర్శి టేకు మల్ల సమ్మయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బెజ్జంకి కాళిదాస్, రీజనల్ కార్యదర్శి కొమ్ము కొమురయ్య యాదవ్, జోనల్ కమిటీ సభ్యులు ఎ.శ్రీనివాస్ రావు, బొడిగె మహేష్, మంథని, జగిత్యాల డిపో కార్యదర్శులు జీ.రమేష్,లక్ష్మణ్, మంథని డిపో అధ్యక్షులు.వై.ఎస్. రెడ్డి, కరీంనగర్ 2వ డిపో కమిటీ సభ్యుల ం.జీ.ఎల్.నారాయణ టీ.సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



తిమ్మాపూర్, జూన్ 17 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్,ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం,ఆహార నాణ్యత,వంటశాల పరిశుభ్రత,ఆహార నిల్వ గది స్టోర్ రూమ్ నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అసిస్టెంట్ కలెక్టర్ భోజన నాణ్యత,పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు పాఠశాల యాజమాన్యం పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే మిడ్ డే మీల్స్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కనపర్తి చంద్రశేఖర్,తమ్మన్నవేణి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు అందరు సహకరించాలి

### – సీఐ రంజిత్ రావు. ఎస్సై వెంకటేష్.

కాల్వ శ్రీరాంపూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి) నేరాల నియంత్రణ శాంతి భద్రతల దృశ్య ప్రజలంతా పోలీసులకు సహకరించి నేరాలను నియంత్రించాలని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఎస్సై వెంకటేశులు ప్రజలకు సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో బుధవారం రోజున. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కాలనీలో నిర్వహించారు. ప్రతి ఇల్లును సోదా చేశారు. 20 గుడుంబా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. 40 లైసెన్సు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సర్పంచ్ రేకు ల జ్యోతి రఘు. ఉప సర్పంచ్ మేడి అశోక్ లు. నేరాల నియంత్రణకు 20 సీసీ కెమెరాలు ఏర్పాటుకు అంగీకరించారు. వారిని ఎస్సై సీఐ అభినందించారు. నూతనంగా కార్డెన్ సర్చ్ కు వచ్చిన సిఐ రంజిత్ రావు. తో పాటు. ఎస్ఐ వెంకటేశులను కాంగ్రెస్ పార్టీమైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు. రహీం ఖాన్ శాల్వలతో ఘనంగా సత్కరిం చా రు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పొన్నాల పల్లెలో ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం



గంభీరావుపేట జూన్ 17 ( ప్రజా జ్యోతి);గంభీరావు పేట మండలం పొన్నాల పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ గారి చొరవతో గ్రామస్తుల ప్రోద్బలంతో ప్రాథమిక పాఠశాల పొన్నాల పల్లె పాఠశాలను 15 మంది విద్యార్థులతో బుధవారం రోజున ప్రారంభించడం జరిగినది. పాఠశాల పున ప్రారంభానికి గ్రామస్తుడు అయిన కనకరాజు కృషి అనిర్వచనీయమైనది. పాఠశాలకు ఉమేరా సుల్తానా, ఎస్జీటీ, గారిని తాత్కాలిక సర్దుబాటు ద్వారా పాఠశాల ఉపాధ్యాయురాలిగా నియమించనైనది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ , వార్డు సభ్యులు, మండల విద్యాధికారి గంగారాం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉన్నత పాఠశాల దమ్మన్నపేట ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మరియు ఉపాధ్యాయులు నారాయణ , సిఆర్పి జ్యోతి,కనకరాజు ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ అధినేత కవిత పర్యటన




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ జెండా పండగ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత గురువారం సాయంత్రం నాలుగు గంటలకు వస్తున్నారు టీఆర్ఎస్. జిల్లా ఇంచార్జ్ మజీద్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ సంపత్, వేములవాడ ఇంచార్జి సతీష్, రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్, మారయ్య, చిలుక ప్రవీణ్, ఆనందంలు మాట్లాడుతూ సిరిసిల్ల గడ్డపై టీఆర్ఎస్ అధినేత కవితక్క గురువారం సాయంత్రం నాలుగు గంటలకు సిరిసిల్ల చేరుకొని టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు, ఉద్యమ కారులు, కవులు, రచయితలు, పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా ప్రజలు చేరడానికి ముందుకు వస్తు పార్టీలో చేరుతున్నారన్నారు. కవితక్క ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం పాంచ జన్య పథకాన్ని తీసుకొచ్చి ఉచిత విద్య, వైద్యం, ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడపడానికి కంకణం కట్టుకోవడం జరిగిందన్నారు. రేపు జరగబోయే జెండా పండుగకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శైలజ, మల్లేష్ యాదవ్, నవీన్, భాస్కర్, సురేష్, జావీద్, దేవరాజు, రమేష్, అశోక్, రాకేష్, సామల తిరుపతి, కనకయ్య లు పాల్గొన్నారు.

## శివంగలపల్లి లో విజయవంతంగా వడ్ల కొనుగోలు పూర్తి

### – సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్



కొనరావుపేట, జూన్.17(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో కోనరావుపేట ఫ్యాక్స్ ద్వారా వడ్లు కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని ప్రభుత్వానికి హ్యాండ్వర్ చేసి విజయవంతంగా కొనుగోలు చేశామని సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్, తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సెంటర్ ఇన్చార్జి ట్యాబ్ ఆపరేటర్లు రైతులు సహకరించారని పేర్కొన్నారు. వడ్లు కొనుగోలు లో ఎలాంటి జాప్యం లేకుండా అధిక సంఖ్యలో హమాలీలను తెప్పించి లోడింగ్ చేశామని కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లో డబ్బులు జమ చేశామని తెలిపారు . ఇందులో వీరేందర్ రెడ్డి, రాంరెడ్డి ,తిరుపతి, శ్రీనివాస్, హమాలి సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ఫ్రభుత్వ డిగ్రీ కళాశాలలోదోస్త్ మూడో విడత అడ్మిషన్లు ఈనెల 21 వరకు అవకాశం –ప్రిన్సిపల్.వి. విజయలక్ష్మి.



గంభీరావుపేట జూన్ 17 ( ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంట ర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు దోస్త్ ద్వారా అడ్మిషన్స్ పొందటానికి ఈనెల 21వ తారీకు గడువు ఉన్నదని కళాశాల ప్రిన్సి పల్ ప్రొఫెసర్. వి.విజయలక్ష్మి బుధవారం తెలియజేశారు. మా కళాశాల యందు ఆహ్లదకరమైన వాతావరణంలో చక్కటి బోధన నైపుణ్యం గల( నెట్, సెట్, పీహెచ్డీ ) అధ్యాపకులచే బోధన, సైన్స్ లేబరేటరీ, లైబ్రరీ, జాబు ఓరియంటేషన్, స్కిల్ డెవలప్మెంట్, ఉమెన్ ఎంపవర్మెంట్, ఎన్ఎస్–ఎస్ సెల్, ప్రతి సంవత్సరం దాదాపు 50 నుండి 100 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కలగజేయడం మా కళాశాల యొక్కప్రత్యేకత. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ పొందే అవకాశం, మరియు బీకాం విద్యార్థులకు ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బి ఎఫ్ ఎస్ ఐ కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. మా కళాశాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగ చేసుకొని మీ జీవితానికి బంగారు భవిష్యత్తుకు బాటలు నిర్మించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

–చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం.
– ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాన్ని మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు.
– ప్రతి ఇంటిలో పెద్ద కొడుకునై అండగా ఉంటాను.
– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





గంగాధర జూన్ 17: (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని, చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 70 లక్షల చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మంగపేట, నారాయణపూర్,లక్ష్మీదేవిల్లిగ్రామాలలో రూ. 50 లక్షలతో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి, లక్ష్మీదేవిపల్లి లో రూ. 19.98 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుగుణంగా సంఘ భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందడానికి గ్రామాల్లో ప్రాథమిక ఉప కేంద్ర భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి 2000 ఈత మొక్కలను నాటారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత,ఎంపిడిఓ రాము, సింగల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు లింగాల లింగయ్య,దికొండ బాబాలక్ష్మి మధు,బాసవేని శ్రీనివాస్, దూలం కళ్యాణ్,రామిడి రాజి రెడ్డి,వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం,ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సాగి అజయ్ రావు, మేర్గ కొండయ్య,పడితపల్లి కిషన్, సంపత్,గుజ్జుల బాపురెడ్డి,అట్ల శేఖర్ రెడ్డి,దూలం వీరేశం,కంకణాల రాజగోపాల్ రెడ్డి,సాయిగౌడ్,ప్రభాకర్ , ప్రేమ్ కుమార్ ,గడ్డం అంజయ్య,అత్తపురం తిరుపతి,బత్తిని సత్యనారాయణ,కరీం,గుండవేని తిరుపతి,కోలేపాక మల్లేశం,కొల ప్రభాకర్,వంగల శ్రీధర్,శంకరయ్య,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రులపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం

– బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్
– పుట్ట మధు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
– సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్,జూన్ 17 (ప్రజాజ్యోతి): మాజీ మంత్రి హరీష్ రావు స్కాంల గురించి మాట్లాడడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. బుధవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, అలాంటి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అనేక అవకతవకలు, స్కాంలు జరిగాయని ఆరోపిస్తూ, గతంలో స్కాంలకు అలవాటు పడిన వారికి ఇప్పుడు ప్రతి వ్యవహారంలోనూ స్కాంలే కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచాలనే ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. అయితే పేద విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మెస్, కాస్మెటిక్ చార్జీలను 40 శాతం పెంచి విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర మంత్రుల శాఖల్లో టెండర్ల వ్యవహారాలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. కష్టపడి రాజకీయంగా ఎదిగిన నాయకులపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబుపై చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ఖండించారు. నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, పుట్ట మధు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మడుపు మోహన్, అంజనీ ప్రసాద్, వరాల నర్సింగం, కాంరెడ్డి రాంరెడ్డి, దండి రవీందర్, నెల్లి నరేష్, షెహన్షా, ఎల్లారెడ్డి, హనీఫ్, ఖలీల్, బషీర్ పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై బీఎల్‌వోలకు శిక్షణ



రామగిరి, జూన్ 17 (ప్రజాజ్యోతి): ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం (మంథని) మండలాలకు చెందిన బూత్ లెవల్ అధికారులకు బుధవారం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితాల తయారీ, సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పనులు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఏకార్యక్రమానికి పెద్దపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత బీఎల్‌వోలపై ఉంటుందని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే నిర్వహణలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. కొత్తగా అర్హత సాధించిన ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, అనర్హులైన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సురేష్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, ఫారాల స్వీకరణ, ధృవీకరణ ప్రక్రియలపై బీఎల్‌వోలకు వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సరైన ఆధారాలతోనే నమోదు చేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, డిజిటల్ డేటా నమోదు విధానం, ఎన్నికల సంఘం రూపొందించిన మార్గదర్శకాలు, నిబంధనలపై అధికారులకు ప్రత్యేకంగా వివరణ ఇచ్చారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, వేగం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరి తహసీల్దార్ పి.సుమన్, కమాన్‌పూర్ తహసీల్దార్ ఎం.వసంతి, సంబంధిత మండలాల రెవెన్యూ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేసి, తప్పుల్లేని ఓటరు జాబితాల రూపకల్పనకు కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ లో చేరిన కమలం కార్యకర్తలు

**– అధికారం కోసమే బీజేపీ మత రాజకీయాలు**
**– మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

తిమ్మాపూర్, జూన్ 17 ( ప్రజాజ్యోతి ):- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన ప్రముఖుల్లో పిట్టల కృష్ణ, శీలం సంతోష్, అడప సాగర్, జెట్టి శంకర్, గాలిపెల్లి గణేష్, పిట్టల రాజు, గంధం కనకరాజు, ముత్యం అజయ్, శీలం సతీష్, తాళ్ల సాయి, పవన్, లక్ష్మినారాయణ గుర్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని, అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కమలనాథులు ఎప్పటికప్పుడు మత రాజకీయాలను ప్రోత్సహిస్తుంటారని ఆరోపించారు. దేశ ప్రజలు



ఇప్పుడు బీజేపీ తీరును పూర్తిగా అర్థం చేసుకున్నారని, అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీనే ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో పార్టీకి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, లింగాపూర్ గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు తాళ్ల సంపత్, ఉప సర్పంచ్ వెంకటేశ్, పార్టీ నాయకులు రాజయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికైన సుందిల్ల యువకులు



రామగిరి, జూన్ 17 (ప్రజాజ్యోతి): రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన గడ్డం సంతోష్, గడ్డం వెంకటేష్‌తో పాటు పలువురు యువకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షుడిగా బుద్దారి బుచ్చన్న



రామగిరి, జూన్ 17 (ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రముఖ సామాజిక సేవకుడు లయన్ బుద్దారి బుచ్చన్నను క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో బుచ్చన్న చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన బుద్దారి బుచ్చన్న మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన క్లబ్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు క్లబ్ ద్వారా మరిన్ని సేవలు అందేలా సభ్యులందరితో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. బుచ్చన్న నియామకంపై పలువురు ప్రముఖులు, సామాజికవేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ నియామకంతో క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎండ తీవ్రత దృష్ట్యా మజ్జిగ పంపిణీ కొనసాగించాలి:

**– టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య**

రామగిరి, జూన్ 17 (ప్రజాజ్యోతి): ఎండ తీవ్రత దృష్ట్యా ఉపరితల గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంట్రల్ డివిజన్ కమిటీ నాయకులు బుధవారం ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ రామ్మోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. జూన్ నెల మధ్యలో ఉన్నప్పటికీ వర్షాలు లేకపోవడంతో ఉపరితల గనుల వద్ద ఇప్పటికీ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, జూన్ 15తో మజ్జిగ పంపిణీ నిలిపివేసిన నేపథ్యంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎండ తీవ్రత తగ్గే వరకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కొనసాగించాలని కోరారు. గతంలో కూడా వాతావరణం చల్లబడే వరకు ఈ సౌకర్యాన్ని కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తూ అదే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జి జీఎం రామ్మోహన్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ఉన్నతాధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, రమ్యారెడ్డి, స్వామి, షరీఫ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, పొన్నం సదయ్య, దాసరి మల్లేష్, జిటుకు శ్రీనివాస్, అల్లం తిరుపతి, పోతరాజు రవి, భాగం పూర్ణాకర్, నీలం సంపత్, బుద్దే ఉదయ్, బండి బాబురావు, బొట్ల శివశంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ సి లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్స్ పంపిణీ



ఇల్లంతాకుంట జూన్17(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం రోజున ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నాజా 2025-26 వార్షిక పరీక్షలలో 500 మార్కులపైన వచ్చిన 23 మంది విద్యార్థులకు మరియు వారి పేరెంట్స్ ను ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు సత్కరించడం జరిగింది.అదేవిధంగా ' బడిబాట'లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులకు పుస్తకాలను మరియు నోట్ బుక్స్ ను అందజేశారు.అదేవిధంగా ఫిన్లాండ్ పర్యటన ముగించుకు వచ్చిన టీచర్ వి. మహేష్ చంద్ర సర్పంచ్ సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ:ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పడానికి మన ఇల్లంతకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సాధించిన ఫలితాలే నిదర్శనం. పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిన 23 మంది విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందిస్తున్నాను. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఇక్కడి ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. మన పాఠశాల ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర అంతర్జాతీయ స్థాయిలో ఫిన్లాండ్ పర్యటనకు ఎంపికై రావడం మన గ్రామ విద్యా రంగానికి గర్వకారణం. అక్కడ నేర్చుకున్న ఆధునిక విద్యా విధానాలను మన విద్యార్థులకు అందించి, పాఠశాలను మరింత ఉన్నత స్థానంలో నిలపాలని కోరుకుంటున్నాను. గ్రామంలోని ప్రతి ఒక్కరూ బడిబాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి. గ్రామ పంచాయతీ తరపున పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయుల నిరంతర కృషి, విద్యార్థుల కష్టపడే తత్వం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈరోజు నాజా పరీక్షల్లో ఇంతటి ఘన విజయం సాధించగలిగాం. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు డిజిటల్ బోధన, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి వంటి ఎన్నో సదుపాయాలు ఉన్నాయి. నేడు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందుకున్న విద్యార్థులందరూ కూడా ఇదే స్ఫూర్తితో చదివి రాబోయే పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి. పాఠశాల అభ్యున్నతికి, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ ముందుండే గ్రామ సర్పంచ్ గారికి, పాలకవర్గానికి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత, ఉప సర్పంచ్ నాగరాజు శర్మ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కే.వినోద, స్థానిక వార్డుమెంబర్ సి. హెచ్ వంశీ ఉపాధ్యాయులు శ్రీ వి. మహేష్ చంద్ర, శ్రీ ఐ. ప్రదీప్ రెడ్డి, శ్రీ ఎస్. మధుసూదన్ రావు, శ్రీమతి వీ. మంజుల, శ్రీమతి ఎమ్. లత, శ్రీ పి. అనిల్ కుమార్, శ్రీమతి పి. సునీత, శ్రీమతి ఏ. కవిత, శ్రీమతి పి. స్వప్న, శ్రీ సి. హెచ్. సంపత్ రావు, శ్రీమతి వి. సరిత, ,శ్రీమతి సి. హెచ్. సునీత, శ్రీ చొక్కయ్య గారలు, ఎస్ఎంసీ (నాబీజ) సభ్యులు,తల్లిదండులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నామ్ కే వాస్తే' బెల్ట్ షాపుల బంద్..?

- ప్రకటనలకే పరిమితమైన నిర్ణయం!
- కనగర్తిలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు
- చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు



ఇల్లందకుంట, జూన్ 17(ప్రజాజ్యోతి): కనగర్తి గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేస్తున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇటీవల ప్రకటించినప్పటికీ, ఆ నిర్ణయం ఆచరణలో కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నెల 5వ తేదీ నుంచి బెల్ట్ షాపుల బంద్ అమలులోకి వస్తుందని ప్రకటించడంతో గ్రామ మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం గ్రామంలో యథేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతుండటంతో ఆ ప్రకటన కేవలం పేరుకే పరిమితమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న నిర్ణయాన్ని కఠినంగా అమలు చేయాల్సిన పాలకవర్గం బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజ వేస్తోందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపుల బంద్ పై ప్రకటించిన నిబంధనలు అమలవుతున్నాయా లేదా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో గతం కంటే అధికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, కొన్ని చోట్ల బాటిళ్లపై అదనంగా రూ. 50 వరకు వసూలు చేస్తున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాపుల బంద్ పేరుతో తెరవెనుక మరింత విస్తరణకు అవకాశం కల్పిస్తున్నారేమోననే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పాలకవర్గం ప్రకటించిన నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిగా మూతపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

# వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

- 18న విద్యారణ్య భారతి స్వామి నగరానికి రాక....
- వేడుకలకు హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, జూన్ 17( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన దివ్య పుణ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ 16వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. ఈనెల 19 శుక్రవారం రోజున జరగనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అత్యంత వైభవంగా వేడుకలను, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరగనున్నాయి. వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవం రోజైన శుక్రవారం 19 నాడు ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 4:30 నిమిషాలకు జగద్గురువుల కరకమలములచే శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంతనాగేంద్ర స్వామి వారికి అత్యంత వైభవంగా అభిషేక పూజలు జరుగును. ఉదయం 8:00 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండల పూజలతో పాటు లోకకల్యాణార్థం లక్ష్మీగణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం (ఆశీర్వచనం), తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరుగును. త్రిశక్తుల స్వరూపం - మహిమాన్విత దివ్య క్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం శ్రీ మహాసరస్వతి:లి చదువుల తల్లి, జ్ఞానాన్ని ప్రసాదించే విద్యా స్వరూపిణి. ల ఆధ్యాత్మిక నిలయం శక్తివంతమైన పూజా విధానాలతో అలరారే ఈ ఆలయం భక్తులకు నేడు సమస్త భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. 15 ఏళ్ల భక్తుల అచంచల విశ్వాసంతో ఈ ఆలయం కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదిగింది. ఇక్కడి అమ్మవారిని దర్శించుకుని మనసారా మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని, ముఖ్యంగా వ్యాపార వృద్ధి, చదువు, కుటుంబ సౌఖ్యం కలుగుతాయని భక్తుల బలమైన నమ్మకం. అమ్మవారి ఆశీస్సులతో భక్తుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా దేవాలయంలో కన్నుల పండుగగా అనేక ప్రధాన ఉత్సవాలు, పండుగ వేళల్లో ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి. ప్రధానంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ఇక్కడ అత్యంత వైభవంగా జరుగుతాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకో అవతారంలో అలంకరిస్తారు. ఈ సమయంలో ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబరాలు, అన్నదానాలు భారీ ఎత్తున దాండియా నృత్యాలు ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించే విశిష్ట పూజలు, భక్తి ప్రపత్తులకు నిలయంలివిశేష పూజలకు, పర్వదినాల ఆధ్యాత్మికతకు, భక్తికి చిరునామాగా నిలుస్తున్న శ్రీ మహాశక్తి దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రతిరోజూ అశేష సంఖ్యలో తరలివచ్చే ఈ క్షేత్రంలో, విశేష పర్వదినాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. దేవాలయంలో ప్రతి నెల, ప్రతి ఏటా నిర్వహించే వేడుకలు పర్వదినాల్లో కోరికలను తీర్చే శ్రీ మహాశక్తిని దర్శించుకుని, విశేష పూజలలో పాల్గొని అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహాన్ని భక్తులు పొందుతుంటారు. ఈనెల 19, శుక్రవారం రోజున జరిగే ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో, పూజా కార్యక్రమాలలో కూడా హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, త్రిశక్తి స్వరూపులైన శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఈర్ల సురేందర్‌పై చర్యలు తీసుకోవాలి

**--కుక్క శ్రావణ్‌కుమార్, 26వార్డు కౌన్సిలర్ అభ్యర్థి**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 17 ప్రజా జ్యోతి;** ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ, మరోపక్క భూసెంటిల్‌మెంట్స్ చేస్తున్నాడని ఈర్ల సురేందర్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పట్టణానికి చెందిన కుక్క శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఆయన కుటుంబ సభ్యులపై ఈర్ల సురేందర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తనకు కాలు విరిగింది అంటూ, మీడియా సాక్షిగా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను ప్రాధయపడి, ఇప్పుడు అధికారం పోగానే తెలంగాణ తెచ్చినంటువంటి నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. అలాగే ఈర్ల సురేందర్ ప్రభుత్వ ఉద్యోగిగా కమాన్‌పూర్ మార్కెట్‌లో విధులు నిర్వహించాల్సి ఉండగా, విధులకు హాజరు కాకుండా ఇతర కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. ప్రజల పన్నులతో జీతం పొందుతూ ప్రభుత్వ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ డబ్బు, మద్యం పంపిణీ చేసిందని ఆరోపించారు. అలాగే ఈర్ల సురేందర్ ఎంపీటీసీగా పనిచేసిన కాలంలో 25, 26వార్డుల్లో ఇంది రమ్మ ఇళ్ల పేరుతో పలువురి నుంచి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి ఈర్ల సురేందర్‌పై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు.




# సర్ విజయానికి క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేయాలి

**– బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ప్రజా జ్యోతి:** ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు కీలక పాత్ర పోషించాలని అధికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు బుధవారం అమర్‌చంద్ కళ్యాణ మండపంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు విధానం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వే, అర్హులైన ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, నిబంధనల అమలుపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం కోసం అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ఎస్సై జ్యోతి మేడంకు బీసీ సాధికారిక సంఘం ఘన సన్మానం

**ముస్తాబాద్, జూన్ 17( ప్రజా జ్యోతి ):**బీసీ సాధికారిక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ముస్తాబాద్ ఎస్సై జ్యోతి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆమె అందిస్తున్న సేవలను కొనియాడుతూ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య, బీసీ సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్, బీసీ సంఘం జిల్లా నాయకులు తోట ధర్మేందర్, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి జాంగీర్, మండల నాయకులు కదిరే బాలమల్లు గౌడ్, మండల ఉపాధ్యక్షులు మాచర్ల బాలయ్య, సాంస్కృతిక సారథి విభాగం మండల ఇంచార్జ్ ఎండి సజ్జు, శివరాత్రి రాజు, పిట్ల రాజు, పిట్ల సురేష్, సోషల్ మీడియా అధ్యక్షులు తుమ్మనపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న అధికారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎస్సై జ్యోతి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## కోటగిరి రాధమ్మకు బుద్ధార్థి బుచ్చయ్య నివాళి



**రామగిరి, జూన్ 17 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని బుధవారంపేట రామయ్యపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కోటగిరి రాధమ్మకు డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన రాధమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై, రాధమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాధమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో రామయ్యపల్లి సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉప సర్పంచ్ బుద్ధార్థి విజయ, వార్డు సభ్యులు స్వరూప, కత్తెరసాల యాదవ్, కన్నూరి శ్రావణ్, పెంద్రు సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లిమక్తలో మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు



**కొనరావుపేట, జూన్ 17(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పిలుపుమేరకు బుధవారం రోజున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అమ్మ పేరును స్మరించుకుంటూ భూమికి పచ్చని వరం అని మాటల్లో కాదు పనులు చూపిస్తున్న సేవాభావమని ప్రతి మొక్కలో ప్రతి అడుగులో సమాజం పట్ల బాధ్యత ఇదే నిజమైన సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి జలంధర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, గ్రామ శాఖ బూతు అధ్యక్షులు జిన్న రమేష్, సీనియర్ నాయకులు వెలిశాల రవి, తీగల రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జిన్న అనిల్, మల్ల బోయిన విజయ్ ,రాజేశం, సురేష్,విష్ణు,పరిశరములు, స్వామి, తిరుపతి ,సత్తయ్య, మల్లికార్జున్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం.



**కొనరావుపేట, జూన్. 17(ప్రజాజ్యోతి)** కొనరా వుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత,ఇటీవలే బదిలీపై వెళ్లగా ఆమెకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కార్యదర్శి చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులు సిబ్బంది మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త స్థానంలో కూడా అదే విధంగా ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ పసుల పోశయ్య, ఉపసర్పంచ్ నామ వసంత, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు ఉన్నారు.

# ముస్లిం సర్పంచులకు హైదరాబాద్ లో ఘన సన్మానం.!

**– సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర ముస్లిం మైనార్టీ సర్పంచులు.!**



**కోనరావుపేట:జూన్.17(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముస్లిం మైనార్టీ సర్పంచ్ లను గౌరవించి వారిని సన్మానించడం రాష్ట్ర చరిత్రలో ఇది నిలిచి పోతుందని కొనరావుపేట మండలం బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ ఫాష, తెలిపారు. మంగళవారం హైద రాబాద్ లోని రవీంద్రభారతిలోతెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ముస్లిం సర్పంచులు గా ఎన్నికైన 156 మంది సర్పంచులను బీసీ ముస్లింల ఐక్యత చాటాలని మాజీ డిజిపి పూర్ణచంద్రరావు ,మరియు బిసి టైమ్స్ ఎడిటర్ సూర్యరావు, ల అధ్యక్షతన గ్రామాల అభివృద్ధి, ప్రజాసేవలో విశేష కృషి చేసు న్న బీసీ ముస్లిం సర్పంచులను ఘనంగా సన్మానించాలని తెలిపా రు.రాష్ట్రంలో బీసీ ముస్లిం,ప్రజాప్రతినిధులకు మరింత ఆత్మవి శ్వాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించిందని అన్నారు.గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రభుత్వ పథకా లను ప్రజలకు చేరవేసి గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకె ళ్లాలని నాయకులకు ధైర్యంనిచ్చారు.బీసీ ముస్లిం సర్పం చులకు లభించిన ఈ గౌరవం సమాజానికి గర్వకారణంగా ఉం దని స ర్పంచ్ యాస్మిన్ ఫాష, తెలిపారు.ఈ కార్యక్రమంలో మహ మ్మద్ షబ్బీర్, రిటైర్డ్ ఐ ఎఫ్ ఎస్ అధికారి వాహిద్, రిటైర్డ్ తహసి ల్దార్ వి జయ్ కుమార్, లు రాష్ట్రంలోని సర్పంచ్ లు పాల్గొన్నారూ.

## ప్రాథమిక పాఠశాలలో అత్యధిక హాజరు శాతం సాధించిన విద్యార్థికి ప్రశంస..



**ముత్తారం జూన్,17 (ప్రజా జ్యోతి)** మచ్చుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పీఎస్)లో (2వ తరగతి) చదువుతున్న జనగామ సస్య అనే విద్యార్థిని 2025-26 విద్యాసంవత్సరంలో అత్యధిక హాజరు శాతం సాధించి అధికారిక గుర్తింపు అభిన ందనలు అందుకున్నట్లు ఎంఈఓ హరిప్రసాద్ తెలిపారు అక్షయ, గిరిబాబుల కుమార్తె సస్య రోజువారీ పాఠశాల హాజరు ద్వారా చదువుపై ఉన్న శ్రద్ధను చాటుకుంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందిమండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్, స్థానిక సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు డి. శారద ఉపాధ్యాయురాలు కె. సృజనలు సంయుక్తంగా చిన్నారి సస్యకు హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వీజూా ఎన్. హరి ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైనప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సస్య కనబరిచిన అంకితభావాన్ని మిగతా విద్యార్థులు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపల్ కి మురుగునీటి శుద్ధి కేంద్రం నిధులు మంజూరు

**– సీఎం రేవంత్ రెడ్డి, ఒడితల ప్రణవ్ కి కాంగ్రెస్ శ్రేణుల కృతజ్ఞతలు**



**జమ్మికుంట, జూన్ 17 (ప్రజాజ్యోతి):** హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) లను మంజూరు చేస్తూ ప్రభుత్వం 45 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసినట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు..పట్టణాభివృద్ధిలో భాగంగా మురు గునీటి నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంటతో పాటు హుజురాబాద్ మున్సిపాలిటీలో కూడా ఎస్టీపీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్యానికి మేలు జరుగుతుందని తెలిపారు..ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. జమ్మికుంట అభివృద్ధికి మరిన్ని నిధులు, ప్రాజెక్టులు మంజూరు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొలుగూరు సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పొన్నగంటి రవీందర్, పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి, పొన్నగంటి విష్ణు, యాట్ల అశోక్, పొన్నగంటి మధు, బుడిగే శ్రీకాంత్, తోట స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన 12 మంది విద్యార్థులకు నూతన అడ్మిషన్లు..

**– ఎం. ఈ. ఓ ఎన్. హరిప్రసాద్**



**ముత్తారం జూన్,17 (ప్రజా జ్యోతి)** బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేపించాలని చేపడుతున్న బడి బాట కార్యక్రమంకు విశేష స్పందన వస్తున్నట్లు ముత్తారం ఎంఈఓ ఎన్ హరిప్రసాద్ తెలిపారు.మండలశీలోని ని మచ్చుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2026 విద్యాసంవత్సరానికి గానూ బుధవారం 'బడిబాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, వంద శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం చేపటా ్టడం జరిగిందని అన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రా మానికి చెందిన 12 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో చేరారని అన్నారు నిహాల్ గౌడ్ (5వ తరగతి): 3వ వార్డు సభ్యులు సాగర్ – సంధ్య దంపతుల కుమారుడు తో పాటు మరికొందరు విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందారని అన్నారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన 3వ వార్డు మెంబర్ సాగర్‌తో పాటు మిగిలిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు అందుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. శారద, ఉపాధ్యాయురాలు కె. సృజన, విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో హరిపురంలో గ్రామసభ..

**– గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి.**

**– హరిపురం సర్పంచ్ మెంగాని సమత**



**ముత్తారం జూన్,17 (ప్రజా జ్యోతి)** మండలంలోని హరిపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ మెంగాని సమత తిరుపతి ఈ సందర్భంగా ప్రజలకు గ్రామ అభివృద్ధి కొరకు గ్రామస్తులు అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి అధ్యక్షతన గ్రామసభ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ సమత తిరుపతి మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగిందని అన్నారు రాబోయే రోజులలో గ్రామంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని అన్నారు గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస తిరుపతి వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి అడ్డూరి మోహన్ బండారి రవీందర్ యార సునిత రాజిరెడ్డి ఎల్లంపల్లి ఏఈ హరిక్రిష్ణ గీర్ద్ ఏఈ శ్రేయా ఐసిడిఎస్ సుపర్ వైజర్ స్వప్న పి హెచ్ ఎన్ గ్రేస్ మసీూష్ట్ర అనుష స్త్రజూశీ భాస్కర్ అగ్రికల్చర్ ఏఈవో శేశిదర్ లైన్ మెన్ అమీర్ ఖాన్ హేడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఏఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు

# యువతకు క్రికెట్ బ్యాట్లు అందజేత

కొనరావుపేట, జూన్.17(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నీ యువకులకు ఇదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు షాబుద్దీన్ క్రికెట్ బ్యాట్ లను అందజేశారు. అనంతరం ప్రథమిక పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల సంక్షేమం కోసం 5 వేల నగదు విరలాన్ని అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ జిన్న అనిల్,మరియు పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడలతో పాటు విద్యలోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి మరియు విద్యా వికాసానికి సహకరిస్తున్న షాబుద్దీన్ అభినందించారు . సమాజ సేవ పట్ల



అంకితభావంతో ముందుకు వస్తూ యువతకు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న షాబుద్దీన్ సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. వారికి గ్రామ ప్రజలు యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక ఫీజుల దందాపై చర్యలు తీసుకోవాలి

### : డిఈఓకు ఎస్ఎఫ్ఐ వినతి



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 17 ప్రజా జ్యోతి; జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిద ండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, అధిక ఫీజుల దందాను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, టైలు, బెల్టులు, ఇతర విద్యా సామగ్రిని విద్యాసంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గంప నరేష్, సాయి చరణ్, అభివర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ చాలెంజ్ ఫండ్" డీపీఆర్‌లను గడువులోగా పూర్తి చేయాలి: సీడీఎంఏ అధికారిణి శ్రీదేవి

కరీంనగర్ కార్పొరేషన్ , జూన్ 17:(ప్రజాజ్యోతి ):- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సౌజన్యంతో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం "అర్బన్ చాలెంజ్ ఫండ్" కింద కరీంనగర్ నగరంలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టుల సమగ్ర నివేదికల (డీపీర్ ) తయారీపై బుధవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం నుండి ఆ విభాగం ఉన్నతాధికారి శ్రీదేవి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ , ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూసీఎఫ్ పథకం ద్వారా నగరంలో చేపట్టబోయే ప్రాజెక్టుల డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపకల్పనపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు.

**నిర్ణీత గడువులోగా నాణ్యమైన నివేదికలు సమర్పించాలి**

వీడియో కాన్ఫరెన్స్‌లో సీడీఎంఏ అధికారిణి శ్రీదేవి మాట్లాడుతూ... అర్బన్ చాలెంజ్ ఫండ్ నిధులను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వీలుగా పక్కా ప్రణాళికతో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిధుల మంజూరు, పనుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని డీపీఆర్‌ల తయారీలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలన్నారు. నిర్దేశిత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన నివేదికలను నిర్ణీత గడువులోగా ప్రభుత్వానికి



సమర్పించాలని ఇంజనీరింగ్ అధికార్లకు ఆమె దిశానిర్దేశం చేశారు.

**త్వరితగతిన డీపీఆర్‌ల పూర్తి: కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

సీడీఎంఏ అధికారి ఆదేశాలపై కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్పందిస్తూ... నగర సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమైన ఈ పథకం కింద చేపట్టబోయే పనుల డీపీఆర్‌లను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు. నిధుల సద్వినియోగం, పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ డీఈలు దేవేంధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు



కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 17( ప్రజాజ్యోతి ) కరీంనగర్ మార్కెట్ యార్డులో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు యుద్ధ ప్రాతి పదికన చర్యలు చేపడుతున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నంసన్న ఆదేశాల మేరకు ట్రాక్టర్ల సహాయంతో చెత్తను వేగంగా తరలిస్తూ, యార్డు పరిసరాలను పరిశుభ్రంగా మార్చేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డును బుధవారం స్వయంగా సందర్శించిన చైర్మన్ ఆకుల నరసన్న, కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. రైతులు, వ్యాపారులు, హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తూ, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డులో చేపడుతున్న ఈ చర్యలతో రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి..

### – మంథని అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఏట సంపత్..



ముత్తారం జూన్,17 (ప్రజా జ్యోతి) మండలం ఖమ్మం పల్లి గ్రా మంలో ఇందిరమ్మండ్లు అసెంబ్లీ ఎన్నికల సవ యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం. ఇందిరమ్మ ఇండ్లు ఖమ్మంపల్లి గ్రామానికి మంజూరు చేసినారు. కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు పార్టీ సానుభూతిపరులకే ఇండ్లను కేటాయించడం జరుగుతుందని అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మిగిలాయనీ అలాగే గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామపంచాయతీ కార్యదర్శి అడిగినా స్పందించడం లేదని బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ తెలిపారు. ఇంతవరకు ఇండ్ల లిస్టు గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో పెట్టడం లేదు గ్రామ సభ పెట్టి లబ్ధిదారులకు గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాల్సిందిగా బహుజన్ సమాజ్ పార్టీ మంథని అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఏట సంపత్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో కుమార్తెను చేర్చిన సర్పంచి....

### – ప్రజలకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయం



ఎల్లారెడ్డిపేట జూన్ 17 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల లోని దేవుని గుట్ట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచి శ్రీమతి ధరావత్ సుజాత కళ్యాణ్ నాయకులు కలిసి తన కుమార్తెను దేవుని గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్చారు. ఈ సందర్భంగా మన ఊరు మనబడి మన పిల్లల భవిష్యత్తు బంగారు బాట వేయాలని సంకల్పంతో ఈ పాఠశాలలో చేర్పినట్టు సర్పంచి తెలిపారు .పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా సంతోషం వ్యక్తం చేశారు. ఎంఈఓ కృష్ణ హరి ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందుతాయి వారి నిర్ణయంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు

## మహిళ సంఘ భవనానికి శంకుస్థాపన



గంగాధర జూన్ 17: (ప్రజా జ్యోతి): మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బుధవారం మహిళ సంఘూ భవనానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మీ – మధు ఎమ్మెల్యే సత్యాన్ని ఘనంగా శాలువాతో సత్కరించారు. మహిళకు సంఘ భవనానికి రూపాయలు 10 లక్షలను మంజూరు చేసిన ఎమ్మెల్యే సత్యానికి గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళను అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి – మధు గ్రామంలో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## గుండారం ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



ఎల్లారెడ్డిపేట 17 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం ప్రాథమిక పాఠశాలలో బుధ వారం రోజు గ్రామ సర్పంచ్ ప్రభుత్వ ల సరఫరా చేసిన ఉచిత పాఠ్య పుస్తకాలను గ్రామ సర్పంచి మూడవత్ సరోజా చంద్రు నాయక్ ఉప సర్పంచ్ జెట్టి కిషన్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పద్మ విజయ పంపిణీ చేశారు

# వాకర్స్ సమస్యల పరిష్కారం, భవన నిర్మాణానికి కృషి చేస్తాం:

### – డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు






కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 17(ప్రజా జ్యోతి ):- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరం లోని వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శాయశక్తులా కృషి చేస్తామని , నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్లోని కొండ సత్యలక్ష్మీ ఫంక్షన్ హాల్లో “వాకర్స్ ఇంటర్నేషనల్” డిస్ట్రిక్ట్ 304, కరీంనగర్ రీజియన్ 12 ఆధ్వర్యంలో రెండవ కేబినెట్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వాటి పరిష్కార మార్గాలను అన్వేషించారు. సమాజ హితం కోసం వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మాణం చేసేందుకు వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ స్థాపించబడిందని కొనియాడారు. క్లబ్ స్థాపించి 6 మాసాలు పూర్తైన సందర్భంగా రెండవ కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, సభ్యులంతా ఏకగ్రీవంగా పలు తీర్మానాలు చేయడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా హిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయడం గొప్ప విషయమన్నారు.కేబినెట్ సమావేశం వేదికగా కరీంనగర్లో వాకర్స్ భవన నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనను ఆయన స్వాగతించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, నగరపాలక సంస్థ పక్షాన అవసరమైన నిధులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, నగరంలోని అంబేద్కర్ స్టేడియం ఆవరణలో భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేలా కోరడం జరుగుతుందని వెల్లడించారు.వాకర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం చేపడితే రాబోయే తరాలకు అది ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని డిప్యూటీ మేయర్ అన్నారు. అసోసియేషన్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు భాగస్వాములై మంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కోరారు. ప్రతి నిత్యం ఉదయం, సాయంత్రం నడక సాగించే వాకర్లు, ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. నగరంలో వాకర్స్ కోసం అవసరమైన వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంద˘ని, ముఖ్యంగా సొంత భవన నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిధుల మంజూరుతో పాటు స్థల సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్, రీజియన్ ప్రతినిధులు మురళి, గోపాల్ రెడ్డి, మాధవరావు, ఎల్లగౌడ్, కుమార స్వామి, కార్యక్రమ నిర్వాహకులు సుధాకర్ రావు, రమణారెడ్డి, సమ్మిరెడ్డి, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్ గడ్డ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్.జూన్ 17(ప్రజాజ్యోతి ):- నగరంలోని 42వ డివిజన్ పరిధిలోని కాశ్మీర్ గడ్డలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం సుమారు రూ. 32.00 లక్షల మున్సిపల్ నిధులతో ఈ కమ్యూనిటీ హాల్ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.?డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... జరుగుతున్న నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా పక్కా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజ ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పనులను వీలైనంత త్వరగా ముగించి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ.....



ఎల్లారెడ్డిపేట జూన్ 17 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ప్రభుత్వము ఉచిత పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి పంపిణీ చేశారు .ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మా కళాశాలలో 64 శాతం సాధించామని నాణ్యమైన విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నాం తల్లిదండ్రులు తప్పక మా కళాశాలకు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వాసవిని పరశు రాములు మాదాసు చంద్రమౌళి ,చెరుకు భూమక్క, బట్టు కవిత ,విష్ణు ప్రసాద్ ,శ్రీనివాస్ ,గజ్జల గంగాధర్ , రవిచంద్ర ,వెల్దండి సౌమ్య ,గౌతమి ,విమల్ దేవేందర్ షాన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ గుండె శస్త్రచికిత్స...

**– కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్**



కరీంనగర్ టౌన్ జూన్ 17( ప్రజా జ్యోతి) మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియోవాస్కులర్ సర్జరీని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతకాలంగా ఛాతినొప్పి, తీవ్రమైన ఆయాసం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన 54 ఏళ్ల మాధవి చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి రాగా, వైద్య పరీక్షల్లో ఆమె గుండెలోని ప్రధాన మైట్రల్ వాల్వ్ మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహిస్తారని, అయితే ఆ పద్ధతిలో రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని వివరించారు. రోగి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ఛాతి కింది భాగంలో చిన్న గాటు ద్వారా మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిలో మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రోగి కుటుంబ సభ్యులకు వివరించగా వారు అంగీకరించడంతో శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ వల్ల నొప్పి, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడమే కాకుండా, రోగి వేగంగా కోలుకుంటుందని వివరించారు. ప్రస్తుతం మాధవి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్యసేవలను సైతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందించి, కొత్త జీవితం ప్రసాదించిన మెడికవర్ వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టులు డాక్టర్ అనీష్ పబ్బ, డాక్టర్ వాసుదేవరెడ్డి, అనెస్థీషియా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి, ధీరవనిత,ఝాన్సీ లక్ష్మీబాయి

**విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**



వేములవాడ,జూన్,17:ప్రజాజ్యోతి. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులపై వీరోచితంగా పోరాడిన ధీరవనిత ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 268 వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ"భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయులుపై వీరోచితంగా పోరాడిన ధీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి అని, తన చివరి శ్వాస వరకు “నా ఝాన్సీని ఇవ్వను” రాణి లక్ష్మీబాయి వీరనారిగా చరిత్రలో నిలిచారని, ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక అని, ఆమె నవంబరు 19, 1828 న వారణాసిలో ఒక మరాఠా బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిందని, ఆమె తల్లిదండ్రులు భాగీరథి బాయి, మోరోపంత్ తాంబే. చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడంతో ఆమె తండ్రి వద్ద బిథూర్ లో పెరిగిందని, ఆమెకు గుర్రపు స్వారీ, కత్తి సాము మరియు విలువిద్యలో అద్భుతమైన శిక్షణ లభించిందని, 1842లో ఝాన్సీ రాజ్యానికి చెందిన రాజ్యాగంగాధర్ రావు నెవెల్కర్ తో ఆమె వివాహం జరిగిందని, తర్వాత ఆమెకు లక్ష్మీబాయి అని పేరు పెట్టారని, వీరికి కలిగిన మగ బిడ్డ చిన్నతనంలోనే చనిపోవడంతో గంగాధర్ రావు తన బంధువుల అబ్బాయి అయిన దామోదర్ రావును దత్తత తీసుకున్నారని, 1853 లో రాజా గంగాధర్ రావు మరణించిన తర్వాత లార్డ్ డల్హౌసీ ప్రవేశపెట్టిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం ప్రకారం ఆంగ్లేయులు ఝాన్సీరాజ్యంను తమ రాజ్యంలో విలీనం చేసుకోవాలని ప్రయత్నించారని, దత్తపుత్రుడైన దామోదర్ రావుకు రాజ్యాధికారం ఇవ్వాలని లక్ష్మీబాయి చేసిన విజ్ఞప్తిని బ్రిటిషర్లు తిరస్కరించారని, దీనికి వ్యతిరేకంగా 1857 లో జరిగిన మొదటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఝాన్సీ లక్ష్మీబాయి స్వయంగా సైన్యాన్ని నడిపి ఆంగ్లేయులపై భీకరమైన పోరాటం చేసిందని, 1858 జూన్ 17న గ్వాలియర్ లో జరిగిన యుద్ధంలో బ్రిటీష్ సైన్యంతో పోరాడుతూ వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాణాలర్పించిందని, మగ పురుషుడి వేషధారణలో వీపుకు తన చంటి బిడ్డను కట్టుకుని ఆమె చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ,ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

గంగాధర జూన్ 17: (ప్రజా జ్యోతి): మండలంలోని ఉప్పర మల్యాల జడ్పీ పాఠశాలను బుధవారం ఎంపీడీవో డి.రాము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. బలమైన వ్యక్తిత్వం కలిగిన విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ ముద్దం నగేష్ తో కలిసి ఎంపీడీవో రాము విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దం నగేశ్, గ్రామ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసుల పరిష్కారం పై నెలవారీ నేర సమీక్షా



కరీంనగర్ క్రైం,జూన్ 17,ప్రజాజ్యోతి:బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో సీపీ గౌస్ ఆలం పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు,చిన్నారులపై నేరాల దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు షీ టీమ్స్, బ్లూ కోల్ట్స్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.నగరంలో విజిబుల్ పోలీసింగ్, రాత్రి-పగలు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, రౌడీ షీటర్లు, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.హోటళ్లు, లాడ్జీలు, బ్యాంకులు,జ్యువెలరీ షాపుల్లో భద్రతా ప్రమాణాలు పాటించేలా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనల అమలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అలాగే కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటు, జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు,

# అడవిశ్రీరాంపూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శ..

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



ముత్తారం జూన్,17 (ప్రజా జ్యోతి) మండలంలో బుధవారం రోజు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆడవి శ్రీరాంపూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న సట్ల మొగిలి, ప్రమాదంలో గాయపడిన సంగెం వంశీ నీ పరామర్శించారు అనంతరం ఇటీవల మృతి చెందిన బర్ల సర్వవ్వ, బండి రాజు, చొప్పరి రాజేశ్వరి లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ పి.ఎసీ చైర్మన్ గుజ్జల రాజిరెడ్డి , మాజీ సర్పంచులపోరం అధ్యక్షుడు నూనె కుమార్, కేడీసీసీ మాజీ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మాజీ పిఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ గట్టు రమేష్, దుబాసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బర్ల చంద్ర మొగిలి, మాజీ ఉపసర్పంచి మద్దిల దివాకర్, కుటుంబాలను పరామర్శించారు.

# సాగునీరు ఇవ్వకపోతే రైతులతో మహాధర్నా: చేపడుతాం

**– మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కొత్తపల్లి,. జూన్ 17:(ప్రజాజ్యోతి )** కొత్తపల్లి మండల రైతులకు వారం రోజుల్లోగా సాగునీరు అందించకపోతే రైతులతో కలిసి ఆచంపల్లి వద్ద మహాధర్నా నిర్వహిస్తామని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేసి మండలంలోని ఏడు గ్రామాల చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలోని బద్దిపల్లి గ్రామంలో రైతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పంట పొలాలు, చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని ఏడు గ్రామాల్లో చుక్క వర్షం పడకపోవడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, బావులు ఎండిపోయాయని, ఇప్పటికే నార్లు వేసిన పరిస్థితిలో వారం రోజుల్లో నీరు అందకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటానని, సాగునీరు వచ్చేంత వరకు పోరాటం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాళేశ్వరం ద్వారా గతంలో చెరువులు నింపాం ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె సి ఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని వరద కాలువ ద్వారా మిడ్ మానేరు వరకు తరలించి, ఆచంపల్లి తూము ద్వారా నాగుల మల్యాల, బద్దిపల్లి, ఎలగందుల, బావుపేట, కమాన్‌పూర్, కొండాపూర్, శ్రీరాములపల్లి తదితర గ్రామాల చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించామని గుర్తు చేశారు. దీంతో రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులకు కూడా ఉపాధి, ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, మేడిగడ్డ నుంచి వరద కాలువకు నీరు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. లెఫ్ట్ కెనాల్ పనులు పునఃప్రారంభించాలివరద కాలువ నుంచి లెఫ్ట్ కెనాల్ నిర్మాణ పనులు 15 నుంచి 20 ఏళ్ల క్రితమే ప్రారంభమైనప్పటికీ మధ్యలోనే నిలిచిపోయాయని గంగుల కమలాకర్ తెలిపారు. ఆ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తే శ్రీరాములపల్లి సహా పలు గ్రామాలకు శాశ్వత సాగునీటి పరిష్కారం లభిస్తుందని చెప్పారు. లెఫ్ట్ కెనాల్ పనులను ప్రభుత్వం పునరుద్ధరించకపోతే రైతులతో కలిసి తామే స్వయంగా కెనాల్ నిర్మాణానికి దిగుతామని హెచ్చరించారు. మహాధర్నాకు హెచ్చరికకొత్తపల్లి మండలంలోని గ్రామాలకు వారం రోజుల్లోగా వరద కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆచంపల్లి వద్ద మహాధర్నా నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిమ్మపెల్లి పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ.

**– ఉప సర్పంచ్ మానుక సత్యం**



**కొనరావుపేట, జూన్.17(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం నిమ్మపెల్లి ప్రాథమిక పాఠశాలలో ఉప సర్పంచ్ మానుక సత్యం, ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేసి వాటిని సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు మంచి విలువలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలిపల్లి గ్రామంలో ఎల్లమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**ఇల్లంతకుంట జూన్ 17(ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఎల్లమ్మ జాతర మహోత్సవంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొన్నారు ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో పాల్గొన్న భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి సంక్షేమాన్ని ఆకాంక్షించారు. మహోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు. భక్తులు పోలీసు అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచరి, వెంకటేశ్వర్లు, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ అశోక్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ



**రాయికల్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులుగా హాజరైన గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్, ఎపిపిసి చైర్మన్ తాలుక లావణ్య, విడిసి ఉపాధ్యక్షులు ఒరుగంటి శేఖర్ ల చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలను, నోట్ బుక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, స్కాలర్షిప్ లు అందజేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి పథకాలను ఉపయోగించుకోవాలని, గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలల రక్షణకు అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.యు.పి.పి. జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నాగలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడి గా సూరినేని అరుణ్ రావు ఏకగ్రీవం



( కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 17) కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని ఉపసర్పంచ్ అంత కలిసి మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఐలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, యూసఫ్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ బాసవేణి రమేష్ లను ఉపాధ్యక్షులుగా, సంగం గ్రామ ఉపసర్పంచ్ సుదవేని మహేష్ గౌడ్ ను ప్రధాన కార్యదర్శిగా, జోగిన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ ఏల్పుల అంబేద్కర్ ను కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ సర్పంచులతో కలిసి పని చేస్తామని వారి హక్కుల సాధనకై కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్వరాజు పల్లి ఉపసర్పంచ్ బండారి భూమేష్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిధులు జమ.. బాధిత మహిళకు న్యాయం



కథలాపూర్, జూన్ 17(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామానికి చెందిన సురపాక చిన్న లక్ష్మి ఖాతా నుంచి ఇందిరమ్మ ఇల్లు పథకానికి సంబంధించిన రూ.1 లక్ష మళ్లించబడిన ఘటనలో అధికారుల చొరవతో ఆమెకు న్యాయం జరిగింది. బాధితురాలు సురపాక చిన్న లక్ష్మి తన ఖాతా నుంచి నిధులు మళ్లించబడిన విషయాన్ని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి, కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)ను విచారణకు ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన ఆర్డీఓ బ్యాంకు అధికారులతో మాట్లాడి, ఖాతా నుంచి మళ్లించబడిన రూ.1 లక్షను తిరిగి సురపాక చిన్న లక్ష్మి ఖాతాలో జమ చేయించారు. ఈ సందర్భంగా సురపాక చిన్న లక్ష్మి మాట్లాడుతూ, పేద కుటుంబానికి చెందిన మహిళకు న్యాయం జరిగేలా చొరవ చూపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, పోలీసు అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి జోక్యంతో తమ కుటుంబానికి ఊరట లభించిందని అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ ముందుంటారని, బాధిత మహిళకు త్వరితగతిన న్యాయం జరగడం అభినందనీయమని పేర్కొన్నారు.

# పేకాట రాయుల్ల పట్టివేత



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 17) కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో పోలీసులు దాడులు నిర్వహించగా, అక్కడ అక్రమంగా పేకాట ఆడుచున్న 6 మంది వ్యక్తులను పట్టుకున్నారు.వారి వద్ద నుండి పేకాట నిర్వహణకు ఉపయోగించిన నగదు రూ.12,280/-, 6 మొబైల్ ఫోన్లు మరియు 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఎం .చిరంజీవి మాట్లాడుతూప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి జూద కార్యకలాపాలలో పాల్గొనరాదని సూచించారు. అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 17) కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయు పుస్తకాలను ఈరోజు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తానా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు వారసత్వంగా వచ్చినవే

- మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు



కొడిమ్యాల,జూన్ 17,(ప్రజాజ్యోతి): తనపై వచ్చిన భూ కబ్జా ఆరోపణలను మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుణుగోటి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. బుధవారం మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలో రాంసాగర్, హిమ్మత్రావుపేట గ్రామస్తులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాంసాగర్ సర్పంచ్ గంగారావుతో పాటు మరికొందరు ఇటీవల ప్రజావాణిలో తనపై ఫిర్యాదు చేశారని, అయితే ఆ ఫిర్యాదులో పేర్కొన్న పలువురి పేర్లు వారి ప్రమేయం లేకుండానే చేర్చారని ఆరోపించారు. తాను ఎలాంటి భూములను అక్రమంగా ఆక్రమించుకోలేదని స్పష్టం చేశారు.ప్రస్తుతం వివాదాస్పదంగా పేర్కొంటున్న సర్వే నంబర్లు 545, 551లోని భూములు తన తండ్రి నారాయణరావు నుంచి వారసత్వంగా సంక్రమించాయని తెలిపారు. ఈ భూములను 1973లో పునుగోటి లక్ష్మణరావు నుంచి తన తండ్రి సాదాబైనామా ద్వారా కొనుగోలు చేశారని, అందుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని వివరించారు.చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నప్పటికీ వాస్తవాలకు విరుద్ధంగా, సంబంధం లేని వ్యక్తుల పేర్లు చేర్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. తమ కుటుంబ పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సర్పంచ్ తనయుడు సర్కార్ బడిలో చేరిక



కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 17) కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామ సర్పంచ్ దో డ రంజిత్ రెడ్డి తన కుమారుడిని సర్కార్ బడిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు నా పిల్లల్ని ప్రైవేటు పాఠశాలలో చదివించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన విద్య మెరుగైన సౌకర్యాలు అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తదితర అంశాలను గ్రహించి నా కుమారుడిని గత ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాను. గత 12 సంవత్సరాలుగా నవోదయ, సైనిక్ ,గుం౹కుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో వారు సాధించిన ఫలితాలను గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 17) కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయు పుస్తకాలను ఈరోజు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరి కెల్ల లతికా నరేష్, ఉప సర్పంచ్ జానా వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణపై మండల సమన్వయ కమిటీ సమావేశం



కథలాపూర్, జూన్ 17(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు, డయేరియా నియంత్రణ, పల్స్ పోలియో, జాతీయ పురుగుమందుల పంపిణీ (ఎన్‌డీడీ) కార్యక్రమాల అమలుపై మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కథలాపూర్, అంబారిపేట పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. పి. సింధూజ, డా. జి. రచన ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వ్యాధుల నివారణ చర్యలు, ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం. శంకర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి. వేణుగోపాల్, హెచ్.ఈ.ఓ తిరుమల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




- పోలీస్ శాఖకు కనిపించిన లోపాలు
- విద్యాశాఖకు కనిపించడం లేదా?
- విద్యా సంస్థలపై చర్యలు ఎప్పుడు?
- విద్యార్థుల భద్రత ఎవరి బాధ్యత?
- నిబంధనలు ఉల్లంఘిస్తున్నా నో యాక్షన్!
- వీరికి అండదండలు ఎవరివి?

# నిద్రలో విద్యాశాఖ..!




**కరీంనగర్ క్రైం,జూన్ 17,ప్రజాజ్యోతి:** విద్యార్థుల భద్రత విషయంలో పోలీసులు, రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు ఇటీవల చేపట్టిన ప్రత్యేక తనిఖీలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.నిబంధనలు పాటించకుండా విద్యార్థులను తరలిస్తున్న స్కూల్స్,కాలేజీల బస్సులు,ఆటోలు,వ్యాన్లపై అధికారులు కొరడా ఝుళిపిస్తూ జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం కొన్ని వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలు చేపట్టారు.విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించేందుకు తీసుకుంటున్న ఈ చర్యలను తల్లిదండ్రులు స్వాగతిస్తున్నప్పటికీ,మరో కీలక అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.అదే విద్యాశాఖ అధికారుల పనితీరుపై జిల్లాలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటిస్తున్నాయా? విద్యార్థులకు అవసరమైన భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయా? ఫైర్ సేఫ్టీ,అత్యవసర నిష్క్రమణ మార్గాలు,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం,ఆట స్థలాలు, తగిన తరగతి గదులు,అర్హత కలిగిన ఉపాధ్యాయులు వంటి అంశాలపై క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి.

కొన్ని విద్యాసంస్థల్లో కనీస భద్రతా ప్రమాణాలు కూడా లేవని,అయినప్పటికీ అవి యథావిధిగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ అనుమతులు,భవన భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సదుపాయాలు వంటి అంశాలపై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకవైపు విద్యార్థుల భద్రత కోసం వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు,మరోవైపు విద్యార్థులు రోజంతా గడిపే విద్యాసంస్థల పరిస్థితులపై ఎందుకు అంతే స్థాయిలో దృష్టి పెట్టడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం...

కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఫీజుల పెంపు, వివిధ పేర్లతో అదనపు వసూళ్లు జరుగుతున్నప్పటికీ, అందుకు తగ్గ స్థాయిలో సదుపాయాలు కల్పించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చేస్తున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.ప్రజల అభిప్రాయం ప్రకారం, పోలీసులు,ఆర్టీఏ అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లే విద్యాశాఖ అధికారులు కూడా క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి నిబంధనల అమలును పరిశీలించాలి.గుర్తింపు ప్రమాణాలు పాటించని,విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేసే,అవసరమైన సదుపాయాలు కల్పించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.విద్యార్థుల భద్రత అనేది కేవలం వాహనాలకు మాత్రమే పరిమితం కాదని,వారు చదువుకునే పాఠశాల వాతావరణం కూడా అంతే ముఖ్యమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.ఒక చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తున్న అభయహస్తం ఎవరిది?

అయితే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు జరుగుతోందనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు.కొందరు రాజకీయ ఒత్తిళ్లు కారణమని ఆరోపిస్తుండగా,మరికొందరు అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనల అమలు పరిస్థితిపై ప్రజలకు నివేదిక ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్తు, భద్రత, నాణ్యమైన విద్య అనే మూడు అంశాలు ఏ సమాజానికైనా అత్యంత కీలకం. అందుకే ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి విద్యాసంస్థల్లో నిబంధనల అమలును కచ్చితంగా నిర్ధారిస్తేనే తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### విద్యాసంస్థల పనితీరుపై తల్లిదండ్రుల పలు ప్రశ్నలు...

కరీంనగర్ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల పనితీరుపై తల్లిదండ్రులు,ప్రజలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.అన్ని విద్యాసంస్థలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఫైర్ సేఫ్టీ, భవన భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయా? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నారా? భారీ ఫీజుల వసూళ్లపై విద్యాశాఖ పర్యవేక్షణ ఉందా? జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు చివరిసారిగా ఎప్పుడు తనిఖీ చేశారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.స్కూల్,కాలేజీలా వాహనాలపై పోలీసులు, ఆర్టీఏ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, విద్యాసంస్థలలోనూ నిబంధనల అమలుపై విద్యాశాఖ దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య కోసం సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

